# బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

మొదటిపేజీ తరువాయి

మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. ల్గ÷తుల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ గతంలో అన్న మాటలు ప్రజలు మర్చిపోలేదన్నారు. రైతులు, పేద ప్రజలకు లాభం చేసిన ప్రభుత్వం తమదే అని చెప్పారు. ధాన్యం కొనుగోలు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. పంటల దిగుబడులు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడా రైతులకి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలతో కాంగ్రెస్ ముందుకు పోతుందన్నారు. బెంగాల్‌లో బీజేపీకి అనుకూల పరిస్థితులు లేవన్నారు. అక్కడ బీజేపీ గెలిచిందంటే.. అది ఓట్ల చోరీ వల్ల మాత్రమే అని టీపీసీసీ చీఫ్ కుండబద్దలు కొట్టారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

మొదటిపేజీ తరువాయి

అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గ చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గ చూపుతారో తెలియాలి.

# మమత వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం రాజీనామా చేయనంటే డిస్మిస్ చేస్తారు

**అసోం సిఎం హిమంత్ బిశ్వశర్మ ఘాటు వ్యాఖ్యలు**

పశ్చిమబెంగాల్‌లో తాను ఓడిపోలేదని, రాజీనామా చేసేది లేదని టీఎంసీ అధినేత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఘాటుగా స్పందించారు. 'అప్పుడు ఒకటే మార్గం ఉంటుంది. డిస్మిస్ చేయడమే' అని ఒక ఇంటర్వ్యూలో ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా ఆమెను ప్రజలు భరిస్తూ వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంకా భరించరని, రాజ్యాంగ విరుద్ధ ప్రకటనలు చేయడం ద్వారా ఆమె నైజం ఏమిటో మరోమారు తెలిసిందన్నారు. ఓటమి తరవాత హుందాగా ఒప్పుకుని రాజీనామా చేయాల్సింది పోయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చట్టం ఒప్పుకోదన్నారు. మూడుసార్లు అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మంగళవారంనాడు మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించారు. బెంగాల్‌లో తాను బీజేపీతో పోరాడలేదని, ఆ పార్టీ కోసం పనిచేసిన ఎన్నికల సంఘంతో పోరాడానని, తన జీవితంలో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రధాని ఎన్నికల కమిషనర్‌ను 'విలన్'గా పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ గేమ్ ఆడిందని, 100 స్థానాలను బీజేపీ లూటీ చేసిందని అన్నారు. ఇది తమ ఓటమి కాదని, అందువల్ల రాజీనామా చేయనని, రాజ్‌భవన్‌కు వెళ్లనని చెప్పారు. మతాబెనర్జీ రాజీనామాకు నిరాకరిస్తే రాష్ట్రపతి పాలన అమల్లోకి తెచ్చే అవకాశాలుండవచ్చని వినిపిస్తుండగా, ఆ అవసరం లేదని ఎన్నికల కమిషన్ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల గడువు ముగియడానికి ముందే గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానిస్తే చాలని పేర్కొన్నాయి. పశ్చిమబెంగాల్ ప్రస్తుత అసెంబ్లీ గడువు మే 7తో ముగియనుంది. అయితే రెండ్రోజుల తర్వాత మే 9న కొత్త ప్రభుత్వ ప్రమాణస్వీకారానికి బీజేపీ సన్నాహాలు చేస్తోంది.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

మొదటిపేజీ తరువాయి

2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷-లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# ఇచ్చిన హామీలకు .. పాలనకు పొంతన లేదు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో బీజేపీ నేతల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. రిటైర్ ఉద్యోగులకు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద నగదు చెల్లించక పోవడంతో కోర్టు జోక్యం చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేసే పరిస్థితి వచ్చిందంటే.. ప్రభుత్వాన్ని ఎట్లా నడుపుతున్నారో వాళ్లకే తెలియాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునే కాంట్రాక్టర్లకు బిల్లులు అందక గతంలోనే కాదు.. నేడు కూడా వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎంపీ ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లకే కాంగ్రెస్ పార్టీ ప్రజల చేత ఛీ కొట్టించుకునే పరిస్థితులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే ఏకైక మార్గం బీజేపీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో అరాచకం, దుర్మార్గాలు జరిగినా.. ఇది నా జాగీరు అని అహంకారంగా పాలించిన టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీని ప్రజలు ఓడించారని ఎంపీ ఈటల తెలిపారు. తమిళనాడులో స్టాలిన్ మీద ఒక సామాన్యుడు గెలిచాడంటే డీఎంకే ప్రభుత్వంపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమైందన్నారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలని తాను కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. కుటుంబ రాజకీయాలు నడిపేవారు.. ఈ రాష్ట్రానికి తామే ఓనర్లమనే పద్ధతిలో అన్ని వాళ్లే చేసుకునే వారికి, లక్షల కోట్ల రూపాయలు స్కాంలు చేసి డబ్బులు సంపాదించి.. వాటితో ఎన్నికల్లో గెలవాలని కుట్ర చేసే వారికి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు అత్యుత్తమ ఉదాహరణ అని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు. తమిళనాడు ఎన్నికల ఫలితాలు.. చిన్న విషయం కాదన్నారు.దీనిపై లోతుగా ఆలోచించాల్సిన విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత అప్రమత్తంగా, ఎంత షార్ప్‌గా ఉన్నారో ఈ ఫలితాలను బట్టి మనకు అర్థమవుతుందని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

మొదటిపేజీ తరువాయి

తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్ట్స్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజులు.. మానవ హక్కుల సంఘం కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

ఏకపక్షమైనవే కాకుండా వాణిజ్యపరంగా విద్యను మలచరాదనే న్యాయసూత్రాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు మానవహక్కుల సంఘం ఛైర్మన్ షమీమ్ అక్తర్ అటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.వివరాల్లోకి వెళితే.. బోడుప్పల్‌లోని ఒక ప్రైవేట్ పాఠశాల 2026--2027 విద్యా సంవత్సరానికి 50% ఫీజును ముందుగానే వసూలు చేయడం, అలాగే పుస్తకాలు మరియు యూనిఫాంల కోసం ముందస్తు చెల్లింపులు కోరడం వంటి అంశాలపై మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు నమోదైంది. దీనిని విచారించిన హ్యూమన్ రైట్స్ కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం విద్య హక్కు ప్రాథమిక హక్కు కాగా, దానిని లాభాపేక్షతో నిర్వహించరాదని సంఘం పునరుద్ఘాటించింది.తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారం, అలాగే నిర్దిష్ట విక్రేతల వద్ద నుంచే పుస్తకాలు, యూనిఫాంల కొనుగోలు చేయాల్సిందిగా ఒత్తిడి చేయడం వల్ల పారదర్శకత లోపిస్తున్న అంశాలను గమనించిన సంఘం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి తగిన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ నిబంధనల ప్రకారం విడతలవారీగా ఫీజులు వసూలు చేసే విధానాన్ని అమలు చేయాలని సిఫార్సు చేసింది.ప్రొటెక్షన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ చట్టం, 1993 ప్రకారం నిర్ణీత గడువులోగా తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారిని సంఘం ఆదేశిస్తూ, ఈ వ్యవహారాన్ని ముగించింది.

# హైదరాబాద్ ORR పై 33 శాతం యాక్సిడెంట్స్ కు కారణం నిద్రమత్తే !

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్‌పై భద్రత కట్టుదిట్టం చేయాలని అధికారుల కీలక నిర్ణయం తీసుకున్నారు. 2026 మే 05వ తేదీన హైద్రాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమన్వయ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

ఓఆర్ఆర్‌పై రోజుకు సుమారు 2.8 లక్షల వాహనాల రాకపోకలు సాగిస్తున్నట్లు ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. రోజుకు సగటున 5-6 ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలను సున్నాకి తగ్గించాలని ఋ సందర్భంగా సీపీ సజ్జనార్ అధికారులకు సూచించారు.

**ఓఆర్ఆర్ పై జరుగుతున్న ప్రమాదాలకు ప్రధాన కారణాలు గుర్తించారు అధికారులు.**

## యాక్సిడెంట్స్ కు ప్రధాన కారణాలు:

**నిద్రమత్తు -- 33% నిర్లక్ష్య డ్రైవింగ్ -- 25% అతివేగం -- 15% టైర్లు పేలడం -- 14%**

వాహనదారులకు మొబైల్ ద్వారా సేఫ్టీ అలర్ట్స్ పంపించే ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి పోలీసులు కౌన్సెలింగ్ ఇవ్వనున్నారు. ఓఆర్ఆర్‌పై అనవసరంగా వాహనాలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమర్జెన్సీ సమయంలో రెస్పాన్స్ టైమ్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అవసరమైతే ట్రాఫిక్ మార్షల్స్ సేవలు వినియోగించుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఇకనుంచి వాహనాల ఫిట్‌నెస్, టైర్ల నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రతి నెలా రోడ్ సేఫ్టీపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలే ప్రాణాలను కాపాడతాయనే మెసేజ్ వాహనదారుల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి

మోడీకి దమ్ముంటే తెలంగాణకు వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

# 9 రాష్ట్రాల్లో ఆపరేషన్ ఆక్టోపస్ సైబర్ క్రైమ్ పోలీసుల దాడులు

**56 మంది నిందితుల అరెస్ట్**

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆపరేషన్ ఆక్టోపస్ 2.0తో పేరుతో భారీ ఎత్తున దాడులు నిర్వహించారు. తొమ్మిది రాష్ట్రాల్లో ఈ ఆపరేషన్లు నిర్వహించి.. 56 మంది నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో బ్యాంక్ సిబ్బందితోపాటు పట్టుబడ్డ నిందితులకు 101 కేసులతో సంబంధం ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. అలాగే అరెస్ట్ అయిన వారిలో 32 మంది బ్యాంక్ మేనేజర్లు, కేవైసీ అప్రూవర్లు, రిలేషన్‌షిప్ మేనేజర్లతోపాటు ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు. అదే విధంగా15 మంది మ్యూల్ అకౌంట్ హోల్డర్లతో పాటు, 9 మంది అకౌంట్ ఆపరేటర్లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరందరికీ 101 కేసులతో సంబంధం ఉందని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో బాధితులకు రూ. 69.99 లక్షలు రీఫండ్ చేశారు. ఈ 101 కేసుల్లో బాధితుల నుంచి రూ. 9.13 కోట్ల నగదును నిందితులు కొట్టేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇక అరెస్టయిన వారిలో 17 మంది ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌కు సంబంధించిన వారని పోలీసులు వివరించారు. ట్రేడింగ్ ఫ్రాడ్‌లో 30 మంది, డిజిటల్ అరెస్ట్ కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇలా అరెస్టయిన వారిలో తెలంగాణ నుండి అత్యధికంగా 17 మంది ఉన్నారని తెలిపారు. మహారాష్ట్ర నుంచి 14, ఢిల్లీ నుంచి 9, కర్ణాటక నుంచి నలుగురు, ఏపీ నుంచి ఇద్దరు అరెస్టయ్యారని పేర్కొన్నారు. నిందితుల నుంచి 34 మొబైల్ ఫోన్లు, 8 చెక్ బుక్కులతోపాటు 11 షెల్ కంపెనీ స్టాంపులు, ట్యాబ్ సీజ్ చేశామని వివరించారు. సైబర్ పెట్రోలింగ్ ద్వారా అక్రమ బెట్టింగ్, నకిలీ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న 184 సోషల్ మీడియా ప్లా÷ట్లు తొలగించినట్లు పోలీసులు చెప్పారు.

# శాస్త్రీయ వ్యవసాయ సాగుతో అధిక దిగుబడి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 5, 2026:






వ్యవసాయ సాగులో శాస్త్రీయ విధానాలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉద్యాన పంటల, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల తహసిల్దార్ మల్లికార్జున్, చెన్నూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి హాజరై చెన్నూరు నియోజకవర్గ మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ సాగులో శాస్త్రీయ పద్ధతులను తబలంబించడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట సాగు చేయడం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటి వ్యాపార, వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని, ఒకే రకమైన పంట సాగు చేయడం ద్వారా భూసారం తగ్గుతుందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్లో రా రైస్ కు డిమాండ్ ఉందని తెలిపారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తుందని, ఈ క్రమంలో రైతులు సన్న రకం వడ్ల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని, తక్కువ సాగునీటిని వినియోగించి అధిక దిగుబడి పొందే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. రైతు వేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పిడి, సాగు విధానం, పంటల రకాలు ఇతర అంశాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ పంట సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని తెలిపారు. పంట సాగు సమయంలో అవసరం మేరకు మాత్రమే యూరియా, డి ఎ పి వినియోగించాలని, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన అధికారులు అందుబాటులో ఉంటారని, పంట సాగులో ఏమైనా అవసరమున్నట్లయితే అధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు విత్తన కిట్లను అందజేశారు. అంతకుముందు చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర పాఠశాల, సంక్షేమ వసతి గృహం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని సోమనపల్లిలో తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్ల రాజకీయం వల్లే వంతెన ఆలస్యం - ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆరోపణలు

**•ఘట్ కేసర్ ప్రజల సహనం పరీక్షించొద్దు - బీజేపీ నాయకుల హెచ్చరిక**

**•ఎన్నికలప్పుడే గుర్తొచ్చే ప్రజలు? - బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలపై ఆగ్రహం**

**•ఘట్కేసర్ ప్రజల ఆశలపై పాలకుల ఆటలు**

**•షూరిటీగా మా డాక్యుమెంట్లు తీసుకొని డబ్బులు ఇప్పించండి మల్లారెడ్డి**

జనసముద్రం న్యూస్ / ఘట్కేసర్ మండల ప్రతినిధి:







ఘట్కేసర్:–భారతీయ జనతా పార్టీ స్థానిక అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘట్కేసర్ ప్రాంతంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ఘాటు విమర్శలు చేశారు. ఘట్‌కేసర్ ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన రైల్వే వంతెన నిర్మాణం గత 17 సంవత్సరాలుగా ఆలస్యమవుతూ రావడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత 20 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పై సుదర్శన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "మాయమాటలు చెప్పడం తప్ప పనిలో పురోగతి లేదు. కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇస్తామని చెప్పి,డాక్యుమెంట్లు తెచ్చి ఇవ్వమని ఆలస్యం చేయడం దుర్మార్గపు చర్య" అని విమర్శించారు. షూరిటీగా మా డాక్యుమెంట్లు తీసుకొని డబ్బులు ఇప్పించమని మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిని డిమాండ్ చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకు వస్తారని,సాధారణ రోజుల్లో ప్రజల సమస్యలు ఎమ్మెల్యేకు పట్టవని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు కూడా 20% కమిషన్ డిమాండ్ చేయడం సిగ్గుచేటు విషయమని,ప్రజల అవసరాల కంటే తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాల వల్లే ఈ రైల్వే వంతెన పని సంవత్సరాలుగా నిలిచిపోయిందని,ఇకపై బీజేపీ ప్రజల తరఫున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల సహనం పరీక్షించొద్దు. వెంటనే పనులు ప్రారంభించాలి,లేకపోతే భారీ ఉద్యమం తప్పదు అని ఆయన ప్రభుత్వం మీద గట్టిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెల్లాక శ్రీధర్,ఉపాధ్యక్షులు పడిగా వీరేశం,యువ మోర్చా కొమ్మిడి విక్రాంత్ రెడ్డి,ఓబిసి ముర్చా బాల నరసింహ,సాకోశాధికారి పవన్ సింగ్,సీనియర్ నాయకులు దేశం అభిమన్యు గౌడ్,పల్లె ఆంజనేయులు,లంబ పవన్,శోభన్ బాబు,గుండె నరేష్,రమేష్ నాయుడు మరియు బూత్ అధ్యక్షులు కంది ప్రవీణ్,నర్సింహా రెడ్డి,ఆకుల పద్మ,చంద్రకళ,మమత శర్మ,బిల్లా సాయి,శ్యామ్ రెడ్డి,సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "దేశమే ధ్యేయం -- మోదీతోనే భవిష్యత్తు:అవుషాపూర్ గ్రామాల్లో గోడ రాతల సందేశం"

**•అభివృద్ధి దిశగా భారత్ -- మోదీ నాయకత్వానికి మేడ్చల్ నుంచి భారీ మద్దతు**

**•గ్రామస్థాయిలో బీజేపీ బలం మరింత పెరుగుతున్న సంకేతాలు**

**•---ఏనుగు సుదర్శన్ రెడ్డి పిలుపుతో సభ విజయానికి సమష్టి కృషి ప్రారంభం**

జనసముద్రం న్యూస్ / ఘట్కేసర్ మండల ప్రతినిధి:




మేడ్చల్ నియోజకవర్గం ఎదులాబాద్ డివిజన్,అవుషాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోడ రాతల కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. "దేశం కోసం మోదీ -- మోదీ కోసం మనం" అనే నినాదాలతో గ్రామమంతా దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డిమాట్లాడుతూ మే 10న పరేడ్ గ్రౌండ్స్‌లో జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ళ బాలేష్,కొలిచెలిమి సత్యనారాయణ,ఏనుగు మచ్చేందర్ రెడ్డి,జిల్లాల రాజశేఖర్ రెడ్డి,రమేష్ నాయుడు,గుండె నరేష్,ప్రభాకర్,సాయిలు,ప్రవీణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి : టి. ఎల్ రవి.




ఏటూరు నాగారం, జన సముద్రం న్యూస్, మే 5.

ఏటూరునాగారం సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్నాయి అని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా ఫ్లెక్సీలు కట్టి ప్రచారాలు చేస్తూ పేద విద్యార్థులను మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే విద్యా సంవత్సరంలో అధిక ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే యూనిఫామ్ పుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అడ్మిషన్ లు పొందుతున్నారని ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తల్లిదండ్రుల ఇండ్లలోకి పంపిస్తూ అడ్మిషన్ తీసుకురావాలని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. మండల విద్యా శాఖ అధికారులు మండలంలో ఉన్న పర్మిషన్ లేని ఏవైతే ప్రైవేట్ పాఠశాల ఉంటాయో పాఠశాల పై విచారణ జరిపి గుర్తింపు రద్దు చేయాల్సిందిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు లేని పక్షంలో భవిష్యత్తులో విద్యార్థుల తల్లిదండ్రులను సమీకరణ చేసుకొని పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రవితేజ,బాలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:

బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ సతీష్ –మానస ల వివాహం చిన్న రావులపల్లి ఫంక్షన్ హాల్ లో జరిగింది. వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,చిన్నరావులపల్లిగ్రామ సర్పంచ్ కొమురె శ్రీకాంత్,బిఆర్ఎస్ నాయకులు పార్టీ నాయకులు పిట్టల అశోక్,యాదాద్రి భువనగిరి గౌరెల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వడకాల శివకుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మొగలిపాక బాలకృష్ణ,జక్కి నాగేష్,అంబేపు శివుడు,కైరంకొండ ప్రభాకర్,బెండ ప్రవీణ్,నరేంద్ర నాయక్ తదితరలు పాల్గొన్నారు.

# ఎంఎంటీఎస్ రైల్వే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం

**•ఎంపి చామల కిరణ్ కుమారు రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ పట్టణ కేంద్రంలో గల ఎంఎంటీఎస్ రైల్వే లైన్ విస్తరణలో బాగంగా రైల్వే డిపార్టుమెంటు భూమి సమీకరించుకునే క్రమంలో 30 మీటర్ల మీరా హద్దులు నిర్ణయించటంతో సుమారు 100 కుటుంబాల తమకు ఎన్నో ఏండ్లుగా గూడుగా ఉన్న ఇండ్లను కొలుపుతున్న తరుణంలో వారికీ అండగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో భాదితులు ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి వారి పరిస్థితిని వివరించడం జరిగింది. ఈ సందర్బంగా ఎంపీ మరియు ఎమ్మెల్యే వీరి సమస్యను పూర్తీగా విని,అర్థం చేసుకుని,అట్టి సమస్యను వెంటనే కలెక్టరు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వీలైతే మార్కింగు హద్దులను తక్కువ మీటర్లకు తగ్గించి బాధితుల సంఖ్య తగ్గేలా చుడాలని,మరియు వీరికి నష్టపరిహారం మర్కెట్ విలువ ఆధారంగా కేటాయించాలని కలెక్టర్ ని కొరారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ,ఎంపి చామలమకిరణ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనలను స్వీకరిస్తూ భాదితులకు తగిన న్యాయం చూసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి.

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



గట్టు ఇప్పలపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ , ఉపసర్పంచ్ దేరంగుల అనిత విజయ్ మరియు వార్డు సభ్యులు.

ఇటీవలే విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఉన్నతమైన ప్రతిభ కనబరిచిన జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు మరియు వారి గురువులైన పాఠశాల జిహెచ్ఎమ్. వెంకటయ్య , రాములయ్య, లక్ష్మణ్ ,శ్రీనివాస్. చంద్రశేఖర్, క్రాంతి కుమార్ మరియు ప్రేమయ్య సార్లను గట్టు ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అనిత విజయ్, గ్రామ వార్డు సభ్యులు మరియు ఎఎపిసి. చైర్మన్ ప్రేమలత .ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులు పల్లపు గీతాంజలి -564, బాణావత్ అరుణ్ -541, బోయిన్పల్లి అక్షర శ్రీ 516,కళ్యాణ్ కార్ నందిని 507, కళ్యాణ్ కార్ అశ్విని 506, రిత్విక రెడ్డి 496ల తో పాటు పదవ తరగతిలో పాసైన అందరి విద్యార్థులను సన్మానించి పాఠశాల అభివృద్ధికి విద్యార్థులలో విజ్ఞానం పెంపొందించడం కోసం ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు చేసే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సాయ సహకారాలు అందిస్తామని గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు..

ఈ శుభ సందర్భంగా
సెక్రటరీ వజీద్.
వార్డు సభ్యులు.కొండమోని రాజశేఖర్. ముకురాల అశోక్ గౌడ్.
దుబ్బ మల్లేష్. శెట్టి రాజశేఖర్.కొమ్ము సురేష్. ఎంగి వెంకటమ్మ రాజు. ఉపాధ్యాయబృందం.
తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 5:



పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మణుగూరు బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు:
ఎ. గేయశ్రీ -- 578 మార్కులు
పూల కుమారి -- 575 మార్కులు
వాణి అక్షయ -- 575 మార్కులు
సహస్ర -- 570 మార్కులు

విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారికి శాలువాలుతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షాహిన్, వైస్ ప్రిన్సిపాల్ మహమ్మద్, సి ఇన్‌చార్జ్ కొమరయ్య, 10వ తరగతి ఇన్‌చార్జ్ నరేష్ కుమార్, ఉపాధ్యాయులు, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోర్స ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# కాలనీవాసులతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్..

మల్కాజిగిరి05 మే (జన సముద్రం న్యూస్):




మల్కాజిగిరి నియోజకవర్గంలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలో దుర్గా నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను మంగళవారం మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. సుమారు రూ. 3.5 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ పనులు కాలనీ వాసులకు ఎంతో ఉపశమనాన్ని కలిగించనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో చాలాకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, బాబు సత్యనారాయణ, సంపత్ రావు, కాలనీ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, చారి, కరణం గోపి, రత్నభూషణ్ రావు, కిషోర్, సచిన్, ప్రసాద్, ఎస్ఎఫ్ఏ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి...పేదల పాలిట పెన్నిధి

## ఆపదలో ఆదుకుంటున్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే కుంభం కి కృతజ్ఞతలు

జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:



బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన బింగి ప్రసాద్ – హేమలత కూతురు వర్షశ్రీ అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో చేరగా అత్యవసర వైద్య చికిత్సల నిమిత్తం రూ. 3,50,000/- మూడు లక్షల యాభై వేల రూపాయల (ఎల్ఓసి) సీఎం సహాయ నిధిని అందజేసిన ఆపద్బాంధవుడు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆపదలో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబసభ్యులు. ఇప్పటివరకు భువనగిరి నియోజకవర్గానికి దాదాపు 5 కోట్ల రూపాయల సీఎం సహాయ నిధితో అభాగ్యులను ఆదుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్,గూడూరు సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్,నాయకులు కాకునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి..

**•రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి..**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**





రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి -- చర్ల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్.

చర్ల మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించి వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.

సత్యనారాయణపురం గ్రామంలోని పెద్దపల్లి--ముమ్మిడివరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ఇప్పటివరకు వచ్చిన ధాన్యం పరిమాణం, కొనుగోలు ప్రక్రియ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలిస్తూ టార్పాలిన్లు, హమాలీలు, తాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని, సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయడానికి తగినన్ని లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం నష్టపోకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు.

అనంతరం సత్యనారాయణపురం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కాకర్లపూడి విజయలక్ష్మి పూర్తి చేసిన ఇల్లు, చినిగిరి రాజు రూఫ్ స్థాయిలో ఉన్న ఇల్లు, కారం నాగరాజు స్లాబ్ దశలో ఉన్న ఇల్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, పునాది నుంచి స్లాబ్ వరకు ప్రతి దశలో ఇంజనీరింగ్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు.నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై సమీక్ష నిర్వహిస్తూ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సిమెంట్, ఇసుక, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి నాణ్యంగా ఉండేలా చూడాలని, పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామంలో మంజూరైన 27 ఇళ్లలో 25 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతుండగా, మిగిలిన ఇళ్లకు గ్రౌండింగ్ వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహ వసతి కల్పించడమే లక్ష్యమని, పనులు నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. మేటర్నిటీ వార్డు, డయాలసిస్ కేంద్రం, మందుల నిల్వ గది, వంటగది, అవుట్ పేషెంట్ విభాగం తదితర విభాగాలను సందర్శించి సేవల నాణ్యతను తనిఖీ చేశారు.

ఓపీ విభాగంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మందుల నిల్వలను పరిశీలించి అవసరమైన ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా స్టాక్ నిర్వహణను క్రమబద్ధీకరించాలని సూచించారు. రోగులకు అందించే ఆహారం నాణ్యతపై దృష్టి సారిస్తూ శుభ్రతతో కూడిన పోషకాహారం అందించాలన్నారు.ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి అత్యవసర సేవల నిర్వహణపై వివరాలు తెలుసుకుని, సమయానికి స్పందిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రిలో త్రాగునీటి కొరత ఉన్నట్లు గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసి నిరంతర నీటి సరఫరా కల్పించాలని ఆదేశించారు. ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, శుభ్రత, మౌలిక సదుపాయాలు అందేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఈదయ్య, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ముకేశ్ ,ఏ ఓ లావణ్య, మిషన్ భగీరథ ఏఈ లు అరుణ్,రాము, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ సాయి వర్ధన్, డాక్టర్లు రాంప్రసాద్, రవికుమార్, తిరుపతిరావు, జాన్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యార్డులో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి...

**జనసముద్రం న్యూస్ కొత్తపేట నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం .మే. 05.**



పుంత రోడ్ల నిర్మాణానికి పూనుకోవాలి...

కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

రావులపాలెం అరటి మార్కెట్ యార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఆయన రావులపాలెం అరటి మార్కెట్ యార్డు ను సందర్శించారు. ముందుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం యార్డులో సమస్యలను పరిశీలించారు. రైతు బజార్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. తదుపరి కొత్తపేట మార్కెట్ కమిటీ సమావేశంలో జిల్లా అధికారి ఏ డి ఏ విశాలాక్షి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు మరియు పాలకమండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ కార్యవర్గం రైతుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. పుంత రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు రావులపాలెం మార్కెట్ యార్డ్ అత్యంత కీలకమైన యార్డ్ అన్నారు. అరటి మార్కెట్ అంటేనే ఏ రోజు వ్యాపారం ఆరోజు జరిగిపోవాలన్నారు. రైతులు, సైకిల్ వెండర్లు, ఎగుమతి దారులు,ఎక్కడెక్కడ నుంచో వ్యాపారస్తులు వస్తారన్నారు. రోజుకి 40,50 లారీలు లోడై అనేక ప్రాంతాలకు ఎగుమతి అవుతాయన్నారు. 35 ఏళ్ల క్రితం అంతా దళారుల రాజ్యమే ఉండేదన్నారు. ధర దళారులు చెప్పిన రేటుకే కొనాలి, వాళ్ళ అమ్మమన్న రేటుకే అమ్మాలి, రైతులను కొట్టిన సందర్భాలు సైతం ఉన్నాయన్నారు. రైతుల మేలు కోసం అటువంటి సందర్భంలో యార్డు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం యార్డులో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, శానిటేషన్ బాగుండడం లేదన్న మాటలు వినబడుతున్నాయన్నారు. సమస్యలన్నింటినీ పరిష్కరించి మార్కెట్ యార్డును అభివృద్ధి పరచాలన్నారు. రైతు బజారు నిర్మించి, బాగా అభివృద్ధి చేయాలన్నారు. కూరగాయలు పంటకు మన ప్రాంతంలో ఎప్పుడూ డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, కూరగాయలు ఎక్కువగా పండించడం వల్ల రైతులకు ఆదాయం వస్తుందన్నారు. రైతులకు సైతం డిమాండ్ ఉన్న కూరగాయల పంటల సాగుపై అవగాహన కల్పించాలన్నారు.

# దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు సన్మానం





**పాఠశాల కరపత్రం విడుదల**

**జన సముద్రం న్యూస్ మే 5.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ పాఠశాల ముఖ్య ఉద్దేశమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేవరకొండ సీఈవో డి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు . 2025 -26 సంవత్సరానికి గాను ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 585/600. 562 నుండి సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించే కార్యక్రమం పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. పాఠశాల కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించి అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కృష్ణవేణి పాఠశాలలో దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలిచి 585 మార్కులు సాధించిందని అందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ విజయం పట్ల విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడినారని వారి అభివృద్ధికి కోసం తమ పాఠశాల టీం కష్టపడి విజయాల వైపు నడిపిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్తమ ఫలితాలతో రాణించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ విజయం పట్ల తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని పాఠశాలను ఆదరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి. రాజకుమార్ రెడ్డి ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో దర్జాగా మట్టి దందా..

**•అసైన్డ్ భూముల అడ్డగా మట్టి తవ్వకాలు..**
**•కోట్ల విలువచేసే మట్టి తరలింపు..**
**•చోద్యం చూస్తున్న అధికారులు పోలీసులు..**
**•మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్.**

**మహేశ్వరం, మే 5 జనసముద్రం న్యూస్:**





మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల, ఎన్టీఆర్ తండా, కొత్త తండా, గంగారం, ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా సమీపంలోని అసైన్డ్ భూములలో ప్రతిరోజు అర్ధ రాత్రిలో మట్టి మాఫియా యదేచ్ఛగా మట్టి దందాలను నడుపుతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దందాను నిర్వహిస్తుంటే అధికారులు, పోలీసులు పట్టించుకోకపోవడంపై ప్రజలు, రైతులు అసహనం వ్యక్తపరుస్తున్నారు. రాత్రి సమయంలో మట్టి టిప్పర్లు నడుపుతుంటే పోలీస్, పెట్రోలింగ్ ఎస్ ఓ టి నిఘా సంస్థలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంత పెద్ద పెద్ద ఎత్తున నడుపుతుంటే చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంతో మట్టి దందా వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారనే సందేహాలు కలుగుతున్నాయి. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయి తండా అసైన్డ్ భూములలో ప్రతిరోజు వందల కొద్ది మట్టి టిప్పర్లు తిరుగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసైన్డ్ భూములలో పెద్ద ఎత్తున మట్టి దందాలు జరుగుతున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని విక్రయిస్తున్నారు. అసైన్డ్ భూములను అడ్డగా మార్చుకొని మట్టి తవ్వకాలను జోరుగా నడిపిస్తున్న వ్యాపారస్తులు. రాత్రి 9,10 గంటల సమయంలో భారీ వాహనంలో హిటాచ్ లను అసైన్డ్ భూములకు తరలించటం జరుగుతుంది. ఉదయం 6 గంటల లోపు తిరిగి భారీ వాహనం ద్వారా హిటాచిలను తరలించడం ఆనవాయితిగా జరుగుతుంది. కోట్లకు కోట్ల విలువ చేసి మట్టిని తరలిస్తున్న అధికారులు, పోలీసులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రిపూట భారీ టిప్పర్లతో మట్టి వ్యాపారాలను నడుపుతున్నారని అంటున్నారు. ఉప్పుగడ్డ తండా, కావలోని భాయ్ తండా, మన్ సాన్ పల్లి, దుబ్బచెర్ల, పెంద్యాల గ్రామస్తులు మట్టి టిప్పర్ల శబ్దాలతో రాత్రిపూట బెంబేలెత్తిపోతున్నారు. వ్యాపారస్తులు వారి ధన బలంతో అధికారులను లో బరుచుకొని మట్టి వ్యాపారాలను కొనసాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి సమయంలో ధ్వని, వాయు కాలుష్యంతో తండా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెవెన్యూ అధికారులు, పోలీసులు కఠినంగా వ్యవహరిస్తేనే ఈ మట్టి దందాకు బ్రేకులు వేయవచ్చని ప్రజలు విశ్వసిస్తున్నారు.

విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాము.

తాసిల్దార్ చిన్న అప్పలనాయుడు.

అసైన్డ్ భూములలో మట్టిని విక్రయించిన అక్రమంగా అమ్మకాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటాం. అసైన్డ్ భూములలో మట్టి వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేస్తాము. సదరు వ్యాపారస్తులపై రెవెన్యూ చట్ట ప్రకారం శిక్షిస్తాం..

# నిబంధనల ప్రకారం వరి ధాన్యం కొనుగోలు చేయాలి,





**•పోలంపల్లి వరి కొనుగోలు కేంద్రం పరిశీలన,**
**• మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 5, 2026:**


రైతు సంక్షేమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని భీమారం మండలం పోలంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 5, 2026:** వరి





కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మిట్టపల్లిలో గల శ్రీరామ రైస్ మిల్, శివరామకృష్ణ రైస్ మిల్, గుల్లకోటలో గల శ్రీరామచంద్ర రైస్ మిల్ లను జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లుల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జన్నారం మండలంలోని పొన్కల్, రెండ్లగూడ, మొర్రిగూడ, దండేపల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యము కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు నిబంధనల ప్రకారం తాలు, తప్ప, తేమ లేకుండా ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఎఫ్ ఏ క్యూ నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతి సౌకర్యాలు త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్లు, హస్క్ రిమూవర్స్, ఇతర సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జన్నారంలో గల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ గోదామును పరిశీలించి మండల కేంద్రంలో గల రాఘవేంద్ర రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి సీఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 5,2026:**








రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , మంగళవారం రోజున చెన్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు,స్టేషన్ భౌగోళిక పరిస్థితులు,సిబ్బంది పనితీరు,స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న కేసుల వివరాలు, గ్రామాల వివరాలను సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ మరియు విజిబుల్ పోలీసింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కావడంతో పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,సరిహద్దు గ్రామాలను తరచుగా సందర్శించాలని, మారుమూల ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. వారి వెంట చెన్నూరు సిఐ బన్సీలాల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు

# చేపల వేటకు వెళ్ళిన వ్యక్తి ఇంటికి తిరిగి రాక మరుసటి రోజు చెరువులో శవమై తేలియాడుతూ ఉన్నాడు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: ఉబ్బనపల్లి ప్రసాద్ మే:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ కార్పొరేషన్ పరిధిలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన బాదావత్ శ్రీను వా/శీ గోరియా వయసు 45 సంవత్సరాలు అను వ్యక్తి సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు తన ఇంటి నుంచి బయలుదేరి ఊరి వెనక ఉన్న నిమ్మలకుంట చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు సాయంత్రం నాలుగు గంటల సమయంలో చెరువు కట్టమీద అతని బట్టలు చెప్పులను అతని కుటుంబ సభ్యులు గమనించి పోలీసువారికి తెలియపరచగా సోమవారం రాత్రి సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి అలాగే చుంచుపల్లి సి ఐ ఆర్ వెంకటేశ్వర్లు చెరువులో గాలింపు చర్యలు చేపట్టగా మంగళవారం ఉదయం తెల్లవారుజామున 6 గంటలకు శ్రీను చనిపోయి చెరువుపై తేలాడుతూ ఉన్నాడు బాదావత్ శ్రీను నిమ్మలకుంట చెరువులోకి చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి చనిపోయినాడు అని అతని భార్య బాదావత్ శారద ఇచ్చిన దరఖాస్తు మీద కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించి దర్యాప్తు చేస్తున్నామనీ స్థానిక ఎస్సై రమాదేవి అన్నారు మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు సుజాతనగర్ పోలీస్ ఒక ప్రకటనల ద్వారా తెలియజేశారు

# పోలీసులంటే అయ్యేటి వ్యక్తులు కారు.... మనలోని వారే....

- మన పోలీస్ - మన ఊరు
- సిద్ధిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

**జన సముద్రం న్యూస్, కోహెడ మే 5: ( కోహెడ ప్రసాదరావు)**

పోలీసులంటే బయట వ్యక్తులు కారు.. మన సమాజంలోని వారే నన్న భావన ప్రజల్లో కలగాలని అందుకనే తాము ప్రజలతో మమేకం కావడానికి మన ఊరు మన పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని లక్ష్మీ గార్డెన్ లో మంగళవారం జరిగిన మన ఊరు మన పోలీస్ కార్యక్రమానికి హాజరై ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

సిద్దిపేట జిల్లా ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన "మన పోలీస్ – మన ఊరు" కార్యక్రమంలో భాగంగా నేడు కోహెడ గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్, ఐపీఎస్ అధికారిని రష్మీ పెరుమాల్ సందర్శించారు.
గ్రామానికి విచ్చేసిన పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కు గ్రామ మహిళలు కోలాటాలతో, కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో పరిధిలో ఏర్పాటు చేసిన 30 సిసిటివి కెమెరాలను, సిసిటివి కెమెరాలను సీపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో

భాగంగా కమిషనర్ రష్మీ పెరుమాళ్ సందర్శించి . నిబంధనలు, మాదకద్రవ్యాల వ్యతిరేకత థీమ్‌తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు. ఆ తర్వాత






స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. అన్ని గ్రామాలకు.వాలీబాల్ కిట్టు అందచేత చేశారు పోలీస్ బృందం మరియు గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు.
ఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా రూపంలో అవగాహన కల్పించగా, పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.
ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఏప్రిల్ 1న ప్రారంభమైన మన పోలీస్ – మన ఊరు' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని చెప్పారు.పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదని, మనలో ఒకరిని భావం పోలీస్ లను చూస్తే ప్రజల్లో కలగాలని అన్నారు.గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలని చెప్పారు. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం, డ్రగ్స్, మద్యం అలవాట్లు వంటి సమస్యలపై తమకు వినతులు వస్తున్నాయని అన్నారు.వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుక్కుంటామని తెలిపారు మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు, పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు, మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని తమ విశ్వసిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని, గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ విజ్ఞప్తి చేశారు . తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు
ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, స్థానిక ఏసిపి సదానందం, స్థానిక హుస్నాబాద్ సి ఐ శ్రీను, స్థానిక ఎస్ఐ ఎస్సై అభిలాష్ పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే వారి శాతం పెంచాలి : ఎంపీడీవో సంకీర్త్.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 5.**

పినపాక మండలంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కార్మికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ సెక్రటరీలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల వారీగా పనుల్లో పాల్గొనేవారి హాజరు తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలు, పనుల ప్రగతి, కార్మికులకు చెల్లింపులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, అర్హులైన కార్మికులను ఎక్కువగా భాగస్వామ్యం చేయాలని ఎంపీడీవో సూచించారు. గ్రామ స్థాయిలో అధికారులు



సమన్వయంతో పనిచేస్తే ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు.ఈ సమావేశానికి డీఎల్పీఓ సుధీర్ కుమార్, ప్రత్యేక అధికారి తాతారావు హాజరై పథకం అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశం ద్వారా



ఉపాధి హామీ పనుల మెరుగుదలకు కార్యాచరణ రూపొందించారు. ఈ సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీవో వీరభద్ర స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల మనసులు గెలిస్తే మళ్లీ విజయం మనదే

### పార్టీ నేతలతో లోకేశ్ కాఫీ కబుర్లు



ప్రజల మనసులు గెలవండి.. మళ్లీ, మళ్లీ మనల్ని గెలిపిస్తారని తెలుగు దేశం పార్టీ క్లస్టర్లు, ఇన్‌చార్జిలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో వారితో కాఫీ కబుర్లు పేరుతో సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం జనంలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కేడర్‌దేనని వెల్లడించారు. పనిచేయని వారి పదవులు ఊడతాయని పార్టీ అధినేత హెచ్చరించారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని ఆయన కుండ బద్దలు కొట్టారు. మనం చేసిన అభివృద్ధి – సంక్షేమం ప్రజలకు వివరించాలని దిశా నిర్దేశర చేశారు. అహంకారం వీడి సత్ప్రవర్తన, మంచి మాటలతో ప్రజల మనస్సులు గెలవాలంటూ వారికి సూచించారు. తెలుగుదేశం పార్టీ లీడర్లు, కేడర్ సమన్వయం చేసుకుంటూ అనునిత్యం ప్రజలతో మమేకం కావడం ముఖ్యమని వారికి మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో గొడ్డలి పార్టీ 151 నుంచి 11సీట్లకు దిగజారడానికి వారి అహంకారమే కారణమని వైసీపీని ఉద్దేశించి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.

# ఆదాయం దక్కేలా ఇనుప ఖనిజ వినియోగం

**అధికారులతో సిఎం చంద్రాబాబు**



రాష్ట్రానికి ఆదాయం, యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ఇనుప ఖనిజ నిక్షేపాలను వినియోగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా సంస్థ 17.8 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నక్కపల్లి వద్ద ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తుండగా, జేఎస్‌డబ్ల్యు సంస్థ రాయలసీమలో భారీ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రాన్ని స్టీల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇనుప ఖనిజం లభ్యత అద్భుత అవకాశం అని తెలిపారు. గనుల శాఖపై క్యాంపు కార్యాలయంలో నేడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, ప్రభుత్వ సలహాదారుసతీష్ రెడ్డి, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, ఏపీఎండీసీ వైస్ చైర్మన్, ఎండీ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బెంగాల్, అసోం విజయాలపై ట్రంప్ అభినందనలు

**మోడీ సాధించిన విజయం చారిత్రకమంటూ వైట్ హౌజ్ ప్రకటన**

భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో.. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాంలలో సాధించిన ఘనవిజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. మోదీ సాధించిన ఈ విజయాన్ని 'చరిత్రాత్మకమైనది, నిర్ణయాత్మకమైనది' అని అభివర్ణిస్తూ వైట్ హౌస్ అధికార ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు.
ప్రధాని మోదీకి పంపిన అభినందన సందేశంలో ట్రంప్.. తమ మధ్య ఉన్న బలమైన స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నా స్నేహితుడు నరేంద్ర మోదీకి ఈ గొప్ప విజయం దక్కినందుకు అభినందనలు. భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి తీర్పు రావడం ఆయన నాయకత్వానికి ప్రజలు ఇస్తున్న గౌరవం' అని పేర్కొన్నారు. గతంలో 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల ద్వారా వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.ఈ విజయం కేవలం భారత్‌కే కాకుండా, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి కూడా కీలకమని వైట్ హౌస్ పేర్కొంది. మోదీ పటిష్ఠమైన నాయకత్వంలో భారత్-అమెరికా మధ్య ఉన్న 'సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం' మరింత బలపడుతుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారాన్ని మరింత వేగవంతం చేయాలని ఇప్పటికే ట్రంప్ నిర్ణయించుకున్నారు.ఇక, ఈ అభినందనల పట్ల ప్రధాని మోదీ కూడా స్పందించారు. అమెరికాతో కలిసి ప్రపంచ అభివృద్ధి, శాంతి కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. కాగా, బెంగాల్‌లో తొలిసారి, అస్సాంలో వరుసగా మూడవసారి బీజేపీ విజయం సాధించడంపై అంతర్జాతీయ సమాజం ఆసక్తి చూపుతోంది.

# హైదరాబాద్- చండీగఢ్ విమానంలో పవర్ బ్యాంక్ పేలుడు!




విమానంలో ఓ ప్రయాణికుడికి సంబంధించిన పవర్ బ్యాంక్ పేలి, మంటలు చెలరేగిన ఘటన చండీగఢ్ ఎయిర్‌పోర్ట్‌లో చోటుచేసుకుంది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. వెంటనే ప్రయాణికులందరినీ అత్యవసర ద్వారం నుంచి సురక్షితంగా కిందికి దించేశారు.దాదాపు 200 మంది ప్రయాణికులు, సిబ్బందితో కూడిన ఓ ఇండిగో విమానం మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి చండీగఢ్‌కు చేరుకుంది. ల్యాండ్ అయిన అనంతరం నిలిచి ఉన్న సమయంలో.. ఓ ప్రయాణికుడు తన పవర్ బ్యాంక్ నుంచి మంటలు చెలరేగినట్లు గుర్తించాడు. వెంటనే సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో.. వారు హుటాహుటిన అత్యవసర ద్వారం నుంచి ప్రయాణికులను ఖాళీ చేయించారు. అగ్నిమాపక పరికరాలతో మంటలను ఆర్పేశారు. ఈ ఘటనతో విమానం క్యాబిన్‌లో పొగ అలముకుంది. ఇండిగో సంస్థ ఈ ఘటనను ధ్రువీకరించింది. "ఓ ప్రయాణికుడికి చెందిన వ్యక్తిగత ఎలక్ట్రానిక్ పరికరానికి నిప్పంటుకుంది. భద్రతా కారణాల దృష్ట్యా.. వెంటనే అందరినీ ఖాళీ చేయించాం. సంబంధిత అధికారులకు సమాచారం అందించాం. ప్రయాణికులందరినీ సురక్షితంగా టెర్మినల్‌కు తరలించాం" అని తెలిపింది. అవసరమైన తనిఖీలు చేపట్టిన అనంతరం ఈ విమాన కార్యకలాపాలను పునఃప్రారంభిస్తామని పేర్కొంది.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భూ సమేత లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

**మొగల్తూరు మే 5 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ. పాలెం సౌత్ గ్రామం యాళ్ళ వారి మెరకలో శ్రీ శ్రీ భూ సమేత లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయము నందు నాలుగో వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నరసాపురం ప్రముఖ సిద్ధాంతి శ్రీమాన్ పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి తులసి అర్చన అత్యంత వైభవముగా నిర్వహించారు. నాల్గవ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారి ఆలయ ప్రాంగణమంతా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా చల్ల విశ్వంభర్ రెడ్డి ఎన్నిక,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 5,2026:**

ంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండలంలోని శివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, చల్ల విశ్వంభర్ రెడ్డిని నియమిస్తూ మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు,

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 5:**

అశ్వాపురం మండలానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సుమారు లక్ష రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తుందని,సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించే ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , హరి, తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ కు మోటార్ బిగింపు,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా సిరిపురం మధుకర్ మే 5:**

భీమారం మండలంలోని దాంపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ మోటర్ చెడిపోవడంతో, గ్రామస్తులు దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమురయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో నూతన మోటర్ కొనుగోలు చేసి బోర్ వెల్ బిగింప చేశారు, దాంపూర్ సర్పంచ్ చేగొండ కొమరయ్య, మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా వెంటనే నూతన మోటర్ ను బిగింప చేసి, ప్రజలకు నీటి సౌకర్యం కల్పించినట్టు, గ్రామంలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్టు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



### సుకుమార్‌తో రామ్‌చరణ్

# తదుపరి చిత్రం

## జూలైలో పట్టాలకెక్కే అవకాశం

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ – సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# విజయ్ విజయంతో మారిన సీన్

## జననాయగన్ విడుదలకు క్లియర్ కానున్న లైన్






తమిళ స్టార్ హీరో జోసెఫ్ విజయ్ సినీ ప్రయాణంలో అత్యంత కీలకంగా నిలిచిన చిత్రం 'జన నాయగన్' ఇప్పుడు ఇండియన్ సినిమా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాను తన ఆఖరి చిత్రంగా ప్రకటించిన విజయ్, ఇకపై పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టనున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఏర్పడింది. ప్రతిభావంతుడైన దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రం అసలు ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. అయితే పలు కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. నిర్మాణంలో ఆలస్యం, రాజకీయ పరిస్థితులు, అలాగే అనుకోని అడ్డంకులు 'జన నాయగన్' ప్రయాణాన్ని కష్టతరం చేశాయి. ఇంతేకాకుండా, ఈ చిత్రానికి సంబంధించిన ఓటిటి డీల్ కూడా మధ్యలో నిలిచిపోయినట్లు ప్రచారం జరిగింది. అదే సమయంలో సినిమాపై ఉన్న హైప్ కూడా కొంత వరకు తగ్గిందనే అభిప్రాయాలు వినిపించాయి. ఈ పరిణామాలన్నీ కలిసి సినిమా ప్రభావం తగ్గిపోయిందనే సందేహాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజా రాజకీయ పరిణామాలు 'జన నాయగన్'కు పూర్తిగా కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని పార్టీ ఘనవిజయం సాధించడంతో ఆయన అభిమానుల్లో అపారమైన ఉత్సాహం కనిపిస్తోంది. ఒక హీరోగా మాత్రమే కాకుండా, నాయకుడిగా కూడా విజయ్‌పై ఉన్న విశ్వాసం ఇప్పుడు మరింత బలపడింది. ఇప్పటికే గతంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం' వంటి భారీ ప్రాజెక్ట్‌తో విజయ్ తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించారు. భారీ బడ్జెట్, భారీ అంచనాల మధ్య వచ్చిన ఆ సినిమా కూడా అనుమానాలను చెరిపేసి మంచి వసూళ్లు సాధించింది. ఇప్పుడు అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా 'జన నాయగన్'పై అంచనాలు నెలకొన్నాయి.ముఖ్యంగా, ఒక నటుడు ముఖ్యమంత్రిగా మారిన తర్వాత విడుదలవుతున్న అతని ఆఖరి సినిమా కావడం ఈ చిత్రానికి అదనపు క్రేజ్ తీసుకొచ్చింది. అభిమానులు ఈ సినిమాను కేవలం సినిమాగా కాకుండా, ఒక భావోద్వేగంగా చూస్తున్నారు. తమ హీరో రాజకీయాల్లో విజయం సాధించిన ఆనందంలో, ఈ సినిమాకు అపారమైన ఓపెనింగ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాక్సాఫీస్ ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'జన నాయగన్' ఓపెనింగ్స్ కోలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా రికార్డులు బద్దలు కొట్టే అవకాశముంది. మొదటి రోజు వసూళ్లు ఊహించలేనంత స్థాయిలో ఉండొచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ఒకవేళ సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే, వసూళ్లు ఎక్కడ ఆగుతాయో అంచనా వేయడం కూడా కష్టమవుతుంది.

## ఫౌజీ షూటింగ్ యూనిట్ కారుకు ప్రమాదం

### ప్రమాదంలో ఒకరు మృతి...పలువురికి గాయాలు



ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ఫౌజీ' మూవీ షూటింగ్ కి వెళుతున్న వాహనానికి ప్రమాదం జరగడంతో విషాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌లో భాగంగా ప్రొడక్షన్ యూనిట్ సభ్యులు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురవడంతో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాంతంలో జరిగినట్లు సమాచారం. యూనిట్ సభ్యులు షూటింగ్ కోసం బయలుదేరగా, ఆ కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంతో 'ఫౌజీ' చిత్ర యూనిట్‌లో తీవ్ర ఆందోళన నెలకొంది. చిత్రబృందం సభ్యులు గాయపడిన వారి ఆరోగ్యంపై ఆరా తీస్తూ, అవసరమైన సహాయం అందించేందుకు ముందుకొస్తున్నారు. ప్రమాదంలో ఒకరి మృతి చెందడం సినిమా యూనిట్‌ను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇక ఈ చిత్రాన్ని 'సీతారామం'తో గుర్తింపు పొందిన దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్నారు. ప్రేమ, దేశభక్తి, యాక్షన్ మేళవింపుతో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలను సొంతం చేసుకుంది.

## విశ్వంభర బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్

### హరిగౌరవకు అప్పగించిన చిత్రబృందం

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా సోషియో–ఫాంటసీ చిత్రం విశ్వంభరపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న చిరంజీవి, ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. 'బింబిసార'తో సక్సెస్ అందుకున్న దర్శకుడు మల్లిడి వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. పురాణాల నేపథ్యంలో 14 లోకాల కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం విజువల్ వండర్‌గా నిలవనుందని చిత్రబృందం చెబుతోంది. లోకాలను కాపాడే రక్షకుడిగా చిరంజీవి వింటేజ్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమాలో చిరంజీవికి జోడీగా త్రిష కృష్ణన్ నటిస్తోంది. దాదాపు దశాబ్దం తర్వాత ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం విశేషం. అలాగే ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జూలై 10న ఈ చిత్రం విడుదలయ్యే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా మ్యూజిక్ డిపార్ట్‌మెంట్‌లో ఆసక్తికర మార్పు చోటుచేసుకుంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే తాజా సమాచారం ప్రకారం, నేపథ్య సంగీతం బాధ్యతలను యువ సంగీత దర్శకుడు హరి గౌరకు అప్పగించినట్లు తెలుస్తోంది. పాటల కంపోజిషన్‌ను కీరవాణి చూసుకుంటుండగా, భారీ యాక్షన్ సన్నివేశాలు, ఫాంటసీ ఎలిమెంట్స్‌కు పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించే బాధ్యతను హరి గౌర తీసుకున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన తన పనిని ప్రారంభించారని సినీ వర్గాలు చెబుతున్నాయి. హరి గౌర గతంలో చేసిన ప్రాజెక్టులు ఆయన ప్రతిభను నిరూపించాయి. ముఖ్యంగా హనుమాన్ చిత్రానికి అందించిన సంగీతం మంచి ప్రశంసలు అందుకుంది. అలాగే 'మిరాయ్' వంటి సినిమాలకు ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మెలోడీస్‌తో పాటు గూస్‌బమ్స్ తెప్పించే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఇవ్వడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో 'విశ్వంభర'లో హరి గౌర ఎంట్రీ సినిమాకు మరో ప్లస్ పాయింట్‌గా మారనుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.

# దీపాల వెలుగుల్లో.. అవని మెరుపులు

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు వశిష్ఠ కలయికలో రూపొందిన చిత్రం 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించారు. త్రిష కథానాయిక. సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి తన లుక్‌ను విడుదల చేశారు. అందులో త్రిష దీపాలతో నిండిన పళ్లెం పట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ఈ చిత్రంలో ఆమె అవని అనే పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఈ సోషియో ఫాంటసీ చిత్రం ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఇందులో ఆషికా రంగనాథ్ మరో నాయికగా నటించగా.. మౌని రాయ్ ప్రత్యేక గీతంలో ఆడిపాడారు. కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతమందించగా.. భీమ్స్ ప్రత్యేక గీతానికి స్వరాలు సమకూర్చారు.



### 'కల్ హో నా హో'లో నైనా పాత్ర

# మొదట కరీనా.. తర్వాత ప్రీతి జింతా!




హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'కల్ హో నా హో' ముందు వరుసలో ఉంటుంది. బాలీవుడ అగ్రహీరో షారుక్ ఖాన్, సైఫ్ అలీఖాన్, ప్రీతి జింటా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ రోమాంటిక్ డ్రామాలో నైనా పాత్రలో కనిపించి కుర్రకారుని అలరించింది ప్రీతి.

ఈ పాత్రను మొదట్లో కరీనా కపూర్‌కు ఆఫర్ చేసారట. కొన్ని కారణాల వల్ల ఆమె దీంట్లో భాగం కాకపోవడంతో. ఆ పాత్రలో ప్రీతిని తీసుకున్నార్ర చిత్రబృందం.





### "అది నాకు రాసి పెట్టి ఉంది!"

దీనిపై అప్పట్లోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రీతి స్పందిస్తూ.. "మీరు ఓ షాప్‌కి వెళ్లి ఒక జీన్స్ ప్యాంట్‌ను వేసుకొని చూస్తారు. అది మీకు సరిగ్గా సరిపోతుంది. కానీ దాన్ని మీరు కొనకపోతే.. అది మీ జీన్స్ కాదని అర్థం. ఆ తర్వాత వచ్చే వ్యక్తి వాటిని వేసుకొని చూసి, కొనుగోలు చేసుకుంటే అవి ఆ వ్యక్తికే చెందినవి అవుతాయి. ఇది కూడా అంతే.. కరీనా మొదట ఎంసికే అయినా.. అది నాకు రాసి పెట్టి ఉంది కాబట్టే 'కల్ హో నా హో'లో నటించాను" అని చెప్పుకొచ్చింది.

ప్రస్తుతం దీనికి పంబంధిరవి వీడియా నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం ,మే,06,2026

## ఉత్తమ గురువుగా భాగ్యరాజు నిలవాలి:
## బాపులపాడు మండల ఎంఈఓ రాంబల సింగ్

**హనుమాన్ జంక్షన్ :మే 5( జన సముద్రం ప్రతినిధి సురేష్)**

ఉత్తమ యోగ గురువుగా నిలవలని వ్యాయామ ఉపాధ్యాయుడు, యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజషన్ వ్యవస్తాపకులు బొల్లెద్దు భాగ్యరాజు ని సన్మానించిన బాపులపాడు మండల విద్యాశాఖ అధికారి రాంబాల సింగ్. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బాపులపాడు మండలంలో వ్యాయా ఉపాధ్యాయునిగా, సేవా తత్పరునిగా, ప్రస్తుతం అశోక్ లేలాండ్ లెర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు టూ స్కూల్ కార్యక్రమంలో జూనియర్ ఆఫీసర్ గా వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నటువంటి భాగ్యరాజు గత నెల ఏప్రిల్ 29 నుంచి మే 3 వరకు ఐదు రోజుల పాటు పల్నాడు జిల్లా నరసరావుపేట యంఏయం మహిళా ఫర్మాసి కళాశాలలో జరిగిన రాష్ట్రస్తాయి మొదటి యోగసన స్పోర్ట్స్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ (వైశాప్ ) యోగ కోచ్ ల శిక్షణ తరగతుల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి శిక్షణ పూర్తిచేసున్న సందర్బంగా భాగ్యరాజు ని దుష్యాలువ మెమెంటో తో సన్మానించడం జరిగిందని భవిష్యత్ లో ఉత్తమ గురువుగా నిలవాలని అభినందించి శుభాకాంక్షలు



తెలియజేస్తు మా మండలానికి, కృష్ణ జిల్లాకు యోగ లో విశేష సేవలు అందించాలని . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ కోచ్ భాగ్యరాజు మాట్లాడుతూ మొదటగా ఈ అవకాశం కలిగించిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారికి, ఎల్లప్పుడూ ప్రోత్సాహంచే మండల విద్యాశాఖ అధికారి రాంబాల సింగ్, తోటి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రపంచాన్ని ఆరోగ్య మయంగా మార్చేది యోగ అని అటువంటి యోగ ని యోగ క్రీడాలని ప్రభుత్వం మరింతగా ప్రోత్సాహించాలాని కోరారు.

## పెద్దఆవుటపల్లి పీపీఎల్ (U-16) విజేత 'రైజింగ్ నైట్ రైడర్స్'




**గన్నవరం.పెద్దఆవుటపల్లి, మే 5: జనసముద్రం ప్రతినిధి సురేష్**

యువ క్రీడాకారుల ప్రతిభకు వేదికగా నిలిచిన పెద్దఆవుటపల్లి ప్రీమియర్ లీగ్ (ప్రాా) అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఐపీఎల్ తరహాలో మెగా వేలంతో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఆరు ఫ్రాంచైజీ జట్లు తలపడగా, ఫైనల్‌లో జూనియర్ ఎలెవన్ స్టార్స్ జట్టుపై రైజింగ్ నైట్ రైడర్స్ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు వేడుకలో గన్నవరం ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, గ్రామీణ టీడీపీ అధ్యక్షుడు మున్నా రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేత, రన్నరప్ జట్లకు మున్నా రామకృష్ణ సౌజన్యంతో ₹15,000 నగదు బహుమతిని అందజేశారు. క్రీడలు యువతలో క్రమశిక్షణను పెంచుతాయని, గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి లీగ్‌లు అవసరమని అతిథులు కొనియాడారు.

కీ,శే, ఆళ్ళ శ్రీధర్, కీ,శే, పాలగాని రమేష్ గౌడ్ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ టోర్నమెంట్‌ను ఆర్గనైజర్ నాని పడమట సమన్వయం చేయగా.. నిర్వాహకులు ఆళ్ళ హనోక్, మధు నాగరాజు, పరసా కిరణ్ కుమార్, సీలం మణికంఠ పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో హాజరైన స్థానికులు, క్రీడాభిమానుల మధ్య పోటీలు ఉత్సాహంగా ముగిశాయి.

## రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు దండేపల్లిలో అవగాహన కార్యక్రమం
## ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహణ

**ఎల్కతుర్తి మే 05 (జనసముద్రం):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా దండేపల్లి గ్రామంలో "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం"ను సర్పంచ్ గొలిపెల్లి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త కే. గోపిక మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తగ్గించడం ద్వారా భూమిలో సారం పెరుగుతుందని, దీని వల్ల భవిష్యత్ తరాలకు సుసంపన్నమైన వ్యవసాయ భూమిని అందించగలమని తెలిపారు. మరో శాస్త్రవేత్త బి. రాంచరణ్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులకు అధిక లాభాలు లభిస్తాయని, దీనిని రైతులు విస్తృతంగా అవలంబించాలని సూచించారు. సర్పంచ్ గొలిపెల్లి సంపత్ మాట్లాడుతూ గ్రామంలో భూసారా పరీక్షలు నిర్వహించడం ఎంతో అవసరమని, దీనివల్ల భూమిలో ఉన్న లోపాలను గుర్తించి తగిన సేంద్రియ, రసాయన ఎరువులను సమతుల్యంగా వినియోగించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిర్ర



రాజయ్య, పప్పుల గంగాధర్, మాజీ వ్యవసాయ సొసైటీ డైరెక్టర్ కాగితల శ్రీనివాస్, వార్డ్ సభ్యులు జన్ను సాయి ప్రసన్నతో పాటు రైతులు చిర్ర మొగిలి, వార్దెల్లి అన్నారావు, గినిగంటి సంపత్, వంగ రవికుమార్, చిర్ర సది, బత్తిని కిరణ్, ఏ. జితేందర్, డి. కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు.

## గోనుగుంట్ల వారి వివాహ కార్యక్రమం లో పాల్గొన్న
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, మే 5 :**

వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో జరిగిన గోనుగుంట్ల నాగేశ్వరరావు కుమారుడు అశోక్ వివాహ కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయనకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో కూటమి పార్టీ కార్యకర్తలు, అభిమానులు బాణా సంచా కాలుస్తూ అపూర్వ స్వాగతం



పలికారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లయ్య, నాగవాసు, మిరియాల హనుమంతరావు ఇంకా పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా
## కూరాకుల బాబురావు ఎన్నిక.



**కుక్కునూరు ది. 5 మే 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

విజయవాడలో జరిగిన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మూడవ సభలలో కుక్కునూరు మండలం, కోమట్ల గూడెం గ్రామానికి చెందిన దళిత నాయకులు కూరాకుల బాబురావు నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కూరాకుల బాబురావు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన దళిత హక్కుల పోరాటా సమితి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి దళితుడి అభివృద్ధి కొరకు కృషి చేస్తానని, దళితుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేసి, దళితులకు ఈ పదవి ద్వారా తన వంతు సేవ చేస్తాను అని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకోబడిన వీరికి పలువురు దళిత సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి పై ప్రోత్సాహం



ఎంపీడీవో ఎన్ విజయకుమార్

- మినీ డైరీ యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం
- ఎంపీడీవో ఎన్ విజయకుమార్

**ఎల్కతుర్తి మే 05(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం ఏం పి డి వో ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మినీ డైరీ యూనిట్ల (రెండు బర్రెలు) ఏర్పాటు కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ తెలిపారు. బీసీ కార్పొరేషన్ పరిధిలో యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 10, 2026 వరకు తమ దరఖాస్తులను సంబంధిత గ్రామ పంచాయతీలలో ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఈ పథకం కింద యూనిట్ మొత్తం ఖర్చు రూ. 2,00,000 కాగా అందులో 70 శాతం సబ్సిడీగా మిగతా 30 శాతం బ్యాంకు రుణంగా అందించబడుతుందని ఇదే విధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూడా మినీ డైరీ యూనిట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని.

అర్హులైన లబ్ధిదారులను గుర్తించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలనిఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అర్హతలు:**

దరఖాస్తుదారుడు కనీసం 0.10 ఎకరాల స్వంత వ్యవసాయ భూమి కలిగి ఉండాలి. వయస్సు 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలి. పాడి పరిశ్రమలో అనుభవం ఉండాలి.


**జత పరచవలసిన పత్రాలు:**

పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధృవీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరానికి సంబంధించినవి ఉండాలని తెలిపారు.

## హిందూ దేవాలయ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిని సన్మానించిన గౌడ సంఘం
## శీలం అనిల్ దంపతులకు ఘన సన్మానం

**ఎల్కతుర్తి, మే 5 (జనసముద్రం):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో తిరుగువారం సందర్భంగా హిందూ దేవాలయ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు శీలం అనిల్ దంపతులను గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాల పరిరక్షణ, హిందుత్వ విలువల కాపాడటంలో శీలం అనిల్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల అధ్యక్షుడు శీలం అనిల్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత వైభవంగా



శీలం అనిల్ దంపతులకు సన్మానం

నిర్వహించామని తెలిపారు. వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఎల్లమ్మ అమ్మవారి తిరుగువారం సందర్భంగా తమను సన్మానించిన గౌడ సంఘం పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గోడిశాల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు గొడిశాల రాజేష్, క్యాషియర్ శ్రీపతి సదానందం, కల్లుగీత కార్మిక మండల అధ్యక్షుడు జనగాని లక్ష్మీనారాయణ గౌడ్, డాక్టర్ ఎన్‌ఆర్ఐ సంపత్, బీజేపీ సీనియర్ నాయకులు నాంపల్లి అశోక్, కాంగ్రెస్ నాయకులు శ్రీపతి బుచ్చిరాములు, గోడిశాల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం కృషి







**నరసాపురం మే 5 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం నియోజకవర్గంలో రోజుకు పెరుగుతున్న చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు డంపింగ్ యార్డు ఏర్పాటు అత్యవసరమైంది. ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లిసుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఆర్డీవో దాసిరాజు, నరసాపురం మున్సిపల్ కమిషనర్ అధికారులతో డంపింగ్ యార్డు ఏర్పాటు కోసం నిరంతరం కృషి కొనసాగుతోంది. ప్రాంత ప్రజలకు శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా అవసరమైన చర్యలు తీసుకుంటూ, ఈ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ), సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ కాగిత వెంకటేశ్వరరావు, సీనియర్ టిడిపి నాయకులు సంకు భాస్కర్ నాయుడు, బండారు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గవరపు వెంకట సిద్దార్థ, బొగ్గవరపు రేహాన్ష్ పుట్టినరోజు సందర్భంగా...
## శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో భోజనాల పంపిణీ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, మే 5 :**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాల్లో సోమవారం దాతలుగా బొగ్గవరపు వెంకట సిద్దార్థ, బొగ్గవరపు రేహాన్ష్ పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదాన భోజనాలు పంపిణీ కార్యక్రమం నకు సహకరించిన పేటసన్నీగండ్ల వాస్తవ్యులు ఆటో ఎంప్లాయిస్ ఫైనాన్స్ అధ్యక్షులు బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని రాజ్యలక్ష్మి, బొగ్గవరపు రామకృష్ణ ప్రసాద్ ధర్మపత్ని సాయి ప్రియాంక మరియుకుటుంబసభ్యులు సహకారం అందించారు.

ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు, మద్దు హైమావతి, గుండా ప్రసన్న, ఆతుకూరి అంజిని, బళ్లారి పార్వతి, చింతల శారద, ఊటుకూరి వెంకాయమ్మ, సముద్రాల పద్మ, యక్కల రమాదేవి, వెలుగూరి అరుణ, భాను తేజ, కోట వరలక్ష్మి, గుండా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు ఎమ్మెల్యే భరోసా.. సొంత జీతం నుంచి నెలకు రూ.4000 పింఛన్.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**మే 5 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు తన ఉదారతను చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న ఒక నిరుపేద మహిళకు అండగా నిలబడి, రాజకీయ నాయకుడికి ఉండాల్సిన మానవత్వాన్ని నిరూపించారు. ఎర్రవరం గ్రామానికి చెందిన బేధంపూడి రాణి అనే బాధితురాలికి తన సొంత జీతం నుంచి ప్రతి నెలా రూ. 4,000 ఆర్థిక సాయం అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. కనీసం స్వయంగా కదలలేని స్థితిలో ఉన్న ఆమెకు, కనీస వైద్య ఖర్చులకు కూడా నిధులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి.

ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట రాజు, ఆమె పరిస్థితికి చలించి తక్షణమే స్పందించారు. ప్రభుత్వ పథకాలతో సంబంధం లేకుండా, తన వ్యక్తిగత జీతం నుంచే ఆమెకు పెన్షన్ అందించాలని నిర్ణయించారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గత నాలుగు నెలలుగా ఈ ఆర్థిక సాయం నిరంతరాయంగా అందుతోంది. ఈ



నెల కూడా నాయకులు హోత రాజా స్వయంగా బాధితురాలి నివాసానికి వెళ్లి రూ. 4,000 నగదును అందజేశారు. కష్టకాలంలో తమను గుర్తుపెట్టుకుని సాయం చేస్తున్న ఎమ్మెల్యే పట్ల రాణి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. పదవిలో ఉన్న వారు ప్రజా సమస్యలను కేవలం నిధుల కోణంలోనే కాకుండా, మానవత్వంతో చూడాలని ఎమ్మెల్యే నిరూపించారని కొనియాడారు. "ఎవరూ లేరు" అని కుంగిపోతున్న ఒక నిరుపేదకు "మేమున్నాం" అని ధైర్యం చెప్పడం నిజమైన నాయకత్వ లక్షణమని హర్షం వ్యక్తం చేశారు.

# చెల్లు లక్ష్మీకళ పార్థివ దేహానికి నివాళులర్పించిన మండల టిడిపి ఇంచార్జి,మదన్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి : జనసముద్రం న్యూస్ మే 5**

లక్కిరెడ్డిపల్లి గ్రామంలోని గద్దగుండ్లరాచపల్లి కి చెందిన చెల్లు గంగరాజు ( ఏ ఎస్ ఐ ) సతీమణి చెల్లు లక్ష్మీ కళ (48)అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగింది..

వారి పార్థివ దేహానికి సోమవారం లక్కిరెడ్డిపల్లి టిడిపి ఇన్చార్జ్ మదన్మోహన్ మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నివాళులు అర్పించిన రాష్ట్ర దళిత వేదిక ఉపాధ్యక్షుడు లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, కావలి ఆంజనేయులు,టీచర్ రామచంద్ర, గురుస్వాములు, వెంకటేశ్వర్లు,సుబ్బయ్య,రవిశంకర్, తదితరులు ఉన్నారు.

పెద్ద ఎత్తున గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు, గ్రామంలో విషాదఛాయలు నిండుకున్నాయి

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**మొగల్తూరు మే 5 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కేపీ పాలెం తూర్పుతాళ్ల గ్రామాల మధ్య చోటా హనుమాన్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు గ్రామానికి చెందిన కూరెళ్ళ సత్యనారాయణ వెంకటలక్ష్మి దంపతులు మరియు కుమారుడు కూరెళ్ళ శివకృష్ణ స్పందన దంపతులు వారి కుమార్తె భూమిక కుమారుడు ప్రజ్వల్ జయస్టిక్ మరియు కుటుంబ సభ్యులు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు.

వారి ఆర్థిక సహకారంతో ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 300 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు.



# ఈనెల 7 న మండల సర్వసభ్య సమావేశం

**జన సముద్రం న్యూస్ మే 6 :**

పుల్లలచెరువు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 7వ తేదీ ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మరియదాస్ తెలిపారు. ఎంపీపీ వెంకటయ్య అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు హాజరు కావాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు

# 10వ తరగతి విద్యార్థిని కి ఆర్థిక సహాయం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 5 ;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన చింత కాయల నాగరాజు, నాగలక్ష్మి దంపతుల కుమార్తె భావన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 555 మార్కులు సాధించింది.

విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం సభ్యులు ఆమెని అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొరటా కోటేశ్వరరావు మాస్టారు, టీడీపీ యువత అధ్యక్షుడు కె.వీరు ముదిరాజ్, తూము శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ , అస్సాం పాండిచెర్రీ ప్రజలకు మంచి రోజులోచ్చాయి,

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 5**

పశ్చిమబెంగాల్, అస్సాం, పాండిచేరి, బిజెపి ఘనవిజయం సాధించిన శుభ సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు మంచి రోజులు వచ్చాయి అని అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మూడు రోడ్ల కూడలి జంక్షన్ మధ్య కేక్ కట్ చేసి సీనియర్ నాయకుడు బిజెపి కృష్ణయ్య, మరియు .ఆంజనేయులు ఆధ్వర్యంలో కూటమి నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచుకుని నరేంద్ర మోడీజీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వీట్లు పంచుకున్నారు

ఈ కార్యక్రమానికి, పసుపులేటి ఆంజనేయులు, గురుస్వామి రమణయ్య. ముసల్ రెడ్డి గారి వేదమూర్తి రెడ్డి టిడిపి నాయకులు. ముద్దుల రామచంద్రయ్య టిడిపి నాయకులు. టైలర్ బుజ్జి బిజెపి నాయకులు. పేపర్ రామసుబ్బయ్య బిజెపి నాయకులు. రఘునాథ. కేశవులు బిజెపి నాయకులు. రామకృష్ణటిడిపి నాయకులు. యనమల విశ్వనాథ్ టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు




తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి

94941 84136

fb/janasamudram

www.janasamudram.com

www.epaper.janasamudram.com

youtube / janasamudram.com

# ప్రమాదం అంచున ప్రయాణం

- **పేరుకే నాలుగు లైన్ల రహదారి**
- **ఆచరణలో వైఫల్యం**
- **భవన నిర్మాణ సామాగ్రిని తొలగించాలి.**

**తూర్పుగోదావరి/సీతానగరం/ మే 05/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం రాజమహేంద్రవరం మధ్యగల నాలుగు లైన్ల రహదారి ప్రమాదకరంగా మారింది. ఒక పక్క ఇసుకర్యాంపు నిర్వహణ కారణంగా రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక ఓ పక్క, మరోపక్క భవన నిర్మాణాల పేరిట ఇసుక,కంకర,ఇటుక గుట్టలతో ఉండడంతో జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో చాలామంది గాయాలు పలు కాగా, కొంతమంది మరణించారు. ఈ సందర్భంలోనే మండల యంత్రాంగం అప్రమత్తమై రోడ్డుపైన వరి ధాన్యం ఆరబోతలు ఆపాలని నిర్దేశించడం జరిగింది.

దానితోపాటు రోడ్డుపైన ఫంక్షన్లు, భవన నిర్మాణ సామాగ్రిని ఉంచరాదని, అలా ఉన్న ఎడల వాటిని జప్తు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపిన వాటిని ఆచరణలో చూపించడంలో విఫలమయ్యారు. జిల్లా యంత్రాంగం సైతం రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించమని ఆదేశించిన దాని ఆచరణలో తీసుకురావడం సీతానగరం మండలంలో జరగలేదు.ప్రధానంగాముగ్గళ్ళ, ఇనుగంటివారిపేట, రాజంపేట, బొబ్బిలంక గ్రామాలలో భవన నిర్మాణ సామాగ్రి దర్శనమిస్తున్నాయి. వెంటనే అధికారులు చర్యలు తీసుకుని భవన నిర్మాణ సామాగ్రిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండలం ప్రజలు భావిస్తున్నారు.




# కూటమి ప్రభుత్వంలోనే గుడివాడ అభివృద్ధి: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- **బస్టాండ్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే....**
- **బావోద్వేగంతో కూడిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత...**
- **బైపాస్ రోడ్డు, బస్టాండ్, శివార్ కాలనీలలో మౌలిక వసతుల ఏర్పాటు....**
- **ఇలా అనేక సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం**
- **తొలి విడత ఆరుకోట్లతో వేగవంతంగా బస్టాండ్ నిర్మాణం....**
- **మలి విడత బస్టాండ్ ప్రాంగణంలో అభివృద్ధి పనులు....**
- **తగు జాగ్రత్తలతో ఎండల్లో ప్రయాణికులు రాకపోకలు సాధించాలి.**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.05.**

గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ప్రజా సమస్యలను కూటమి ప్రభుత్వంలో పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ప్రజల భావోద్వేగా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.

గుడివాడ నూతన బస్టాండ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. మూడు అడుగుల మేర నిర్మించిన భవన ఫుట్టింగ్స్ పనులను చూసి అధికారులతో సమీక్షించారు. మెయిన్ రోడ్డుకు నాలుగు అడుగుల ఎత్తు లెవెలింగ్ జరుగుతుందనీ తెలిపిన అధికారులు, నిర్మాణ పనుల పురోగతిని వివరించారు. భారీ వర్షం వచ్చినా నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతోపాటు,డిజైన్ ప్రకారం పనులు జరగాలని అధికారులకు స్పష్టం చేశారు.



అనంతరం ఎమ్మెల్యే రాము బస్టాండ్‌లో పర్యటించి ప్రయాణికులతో మాట్లాడారు.

బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో ఉచిత బస్సు పథకం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పలువురు చిన్నారులతో సరదాగా ముచ్చటించి, ప్రతి ఒక్కరు ఎండల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటూ రాకపోకలు సాగించాలని సూచించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ..**

కూటమి ప్రభుత్వం వచ్చాకే గుడివాడ అభివృద్ధికి మహర్దశ పట్టిందన్నారు. ఆరు కోట్లతో మొదట విడతగా బస్టాండ్ నిర్మిస్తున్నామని, రెండో విడతగా బస్టాండ్ ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరుగుతాయని తెలిపారు.ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ బస్టాండ్ పనులను వేగవంతంగా చేస్తున్నామన్నారు.

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న బస్టాండ్ సమస్యనే కాదు, బైపాస్ రోడ్డు, శివారు కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంలోనే జరిగాయన్నారు.

గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, సీనియర్ నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, రామిదేని వేణుబాబు, బాంబే శీను, డిపో మేనేజర్ సునీల్, ఆర్టీసీ అధికారులు తదితరులు ఎమ్మెల్యే రాము వెంట పర్యటనలో పాల్గొన్నారు.

# కోటనెమలిపురిలో కిషోరీ వికాసం: వైద్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్.



**(జన సముద్రం) (నాయక్) ( రాజుపాలెం ):**

మండలం కోట నెమలిపురి గ్రామంలో ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రం నందు కిషోరీ వికాసం: వారోత్సవాలు భాగంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ కిషోరీ వికాసం: బంగారు భవిష్యత్తుకు ఆడపిల్లలకు పునాది లాంటిదని మానవ వనరుల అభివృద్ధిలో కౌమార దశ అత్యంత కీలకమైనది. ముఖ్యంగా, బాలికలు (11-19 సంవత్సరాలు) ఈ దశలో శారీరక, మానసిక, మరియు సామాజిక మార్పులకు లోనవుతారు. 'కిషోరీ వికాసం' అంటే ఈ కౌమార బాలికలను ఆరోగ్యవంతులుగా, విద్యావంతులుగా మరియు సామాజిక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే సమగ్రమైన ప్రక్రియ. ఇది ఒక బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుంది. చాలామంది బాలికలు రక్తహీనత మరియు పోషకాహార లోపంతో బాధపడుతుంటారు.

వారికి సరైన పోషణ, పౌష్టికాహారంపై అవగాహన మరియు బాలికలను బడి మానేయకుండా చూడటం, ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు మరియు బాలికలు తమ హక్కులను తెలుసుకోవడం, నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని తెలియపరిచారు. డాక్టర్ శ్రీనివాస్ వారికి ఆరోగ్యం మరియు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యత తెలియపరచి వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది: మరియు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక బాలుడికి చదువు చెబితే ఒక వ్యక్తికి చదువు చెప్పినట్లు, కానీ ఒక బాలికకు చదువు చెబితే ఒక కుటుంబానికే చదువు చెప్పినట్లు" అని తెలియపరచి ఆకుకూరలు తృణధాన్యాలు సీజన్లో లభించే పండ్లు ఎక్కువగా తీసుకోవాలని తెలియపరిచినారు శ్రీమతి పి కళ్యాణి అంగన్వాడి టీచర్ మాట్లాడుతూ లింగ వివక్షను ఎదుర్కోవడం ఋతుస్రావం వ్యక్తిగత పరిశుభ్రత, మరియు లైంగిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. కిషోర్ వికాసం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను, ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తోంది.ప్రత్యేక శిక్షణ: 11 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా ఇస్తున్నామని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కళ్యాణి గ్రామ పెద్దలు మరియమ్మ కిషోర్ బాలికలు ఆయుష్ సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

# అకాల వర్షం... అపార నష్టం


- **ఈదురు గాలుల బీభత్సం. నేలకొరిగిన మామిడి చెట్లు**
- **కోత దశలో గాలుల దాటికి రాలిన మామిడి కాయలు**
- **ప్రతి ఏటా మామిడి రైతులుకు నష్టాలే**
- **పలుచోట్ల స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం**

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ . మే 5**

అకాల వర్షాలు ప్రతి ఏటా రైతన్నకు అపార నష్టాన్ని మిగులుచుతున్నాయి.

సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులు తో కూడిన వర్షం కు ఈదురు గాలులు బీభత్సం తోడవడంతో మండలంలోని మద్దిరేవుల, కస్తూరిరాజుగారిపల్లె తదితర గ్రామాల పరిధిలోని మామిడి రైతుల తోటలో కాయలు పూర్తిగా నేల రాలిపోయాయి.

పెనుగాలుల బీభత్సానికి మండలంలోని మామిడి రైతు పంట చేతికందే సమయంలో నేల రాలిపోవడంతో కుదేలైపోయాడు. పక్వానికి వచ్చే మామిడి కాయలు కాస్త నేల రాలిపోగా మామిడి రైతులు గగ్గోలు పెడుతున్నారు. మార్కెట్లో నేలరాలిన మామిడికాయలకు ధరలు లేకపోవడంతో రైతన్నకు గోరుచుట్టు పై రోకటి పోటు అన్న చందంగా మారింది. ప్రతి సంవత్సరం మామిడి పంట పక్వానికి వచ్చే సమయంలో ఈదురు గాలులకు రాలిపోతూనే ఉన్నాయని, ప్రభుత్వం తమకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు వాపోతున్నారు.ఉద్యానశాఖ అధికారులు నష్టపోయిన ప్రతి మామిడి రైతును గుర్తించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.




విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాలలో మామిడి చెట్లు గాలుల దాటికి కూకటి వేళ్ళతో పెకిలించబడ్డాయి.

**నష్టపోయిన మామిడి రైతులను ఆదుకోవాలి**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**

అకాల వర్షాలకు నష్టపోయిన మామిడి రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలి. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పంట నష్టపరిహారం వచ్చేలా చూడాలని ఆయన కోరారు.ఉద్యాన పంటల్లో నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందేలా చూడాలన్నారు.

ఉద్యాన శాఖ అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసిప్రభుత్వానికినివేదికలు పంపేలా చూడాలన్నారు. మండలంలో నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే పరిహారం అందించి ఆదుకోవాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి కోరారు. మామిడి రైతుకు ఎకరాకురూ.20 వేలు పైబడి తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.